క్లుప్తంగా

వినాయక నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ మహేష్

హిందూపురం: హిందూపురంలో 4వ తేదీన జరగనున్న వినాయక నిమజ్జనంలో గణేశ్ మంటపాల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ మహేష్ సూచించారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఆయన మీడియా మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ ఉదయం 10 నుంచి 11 గంటల్లోపు మండపం నుంచి గణేష్ విగ్రహాలను నిమజ్జనోత్సవానికి తరలించాలన్నారు. నిమజ్జనం రోజు ఉదయం 10 నుంచి ఔటర్ రింగ్ రోడ్డులోని ఆటోనగర్, చోళసముద్రం క్రాస్, సేవా మందిర్ వద్ద ఫోర్ వీలర్స్, హెవీవెహికల్స్ రాకపోకలపై నిషేధం విధించామన్నారు. రహమత్‌పురం, కంచి కామాక్షి కల్యాణ మండపం వద్ద కూడా ట్రాఫిక్ డైవర్ట్ చేశామన్నారు. సీఐలు రాజగోపాలనాయుడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

గుడిబండ: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నరసింహమూర్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ మంగళవారం నరసింహమూర్తిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతరాజు, తిప్పేస్వామి, నటరాజు, మంజు, గోవిందప్ప తదితరులు ఉన్నారు.

కంచె తొలగింపు



కంచెను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

పెనుకొండ రూరల్: షిర్డి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంచెను రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. మండలంలోని రాంపురం పంచాయతీలోని వాసుదేవపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 25లో ప్రభుత్వానికి చెందిన అసైన్డ్ భూమి 10.24 ఎకరాల రాళ్ల గుట్టగా ఉంది. రెవెన్యూ అధికారులు సర్వే చేట్టి 7.50 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. దీంతో ట్రస్టు సభ్యుల సమక్షంలోనే కంచెను తొలగించినట్లు తహసీల్దార్ స్వాతి తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మడకశిరరూరల్: మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సీజనల్ వాధ్యులపై వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ప్రబలుతున్న వ్యాధులకు సకాలంలో చికిత్సలు అందించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు భార్గవి, జయవర్ధన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వన సంరక్షణ అందరి బాధ్యత

పరిగి: వన సంరక్షణ అందరి బాధ్యత అని ఇష్టారాజ్యంగా చెట్లను నరికేసి పర్యావరణానికి ముప్పు కలగకుండా భద్రతా చర్యలను చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పర్యావరణ వేత్తలు భాస్కర్‌రెడ్డి, డాక్టర్ భాస్కర్ నాయుడు తెలిపారు. మండలంలోని కొడిగెనహళ్లి ఎస్‌లైట్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ సురేష్‌కుమార్ అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఓ నాగేశ్వరీ, నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ మెంబర్ సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం



ఏఓ సూర్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల: మండల పరిషత్ ఏఓగా విధులు నిర్వహిస్తున్న ఇటీవల పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ అందించిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. మంగళవారం పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ దంపతులను అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్ర , ఎంపీపీ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.



రొద్దంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పరిగి: వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



రొళ్లలో మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అమరాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు

గుండె గుడిలో వైఎస్సార్

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. వాడ వాడల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ నేతలు, అభిమానులు నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.



గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి క్రాస్‌లో..



పెనుకొండలోని మడకశిర రోడ్డులో ..



మడకశిర మండలం కదిరేపల్లి క్రాస్‌లో ...



లేపాక్షి మండల కేంద్రంలో...

రొద్దం: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమ్మ, తిమ్మయ్య, నాయకులు అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, ఎస్.నారాయణరెడ్డి, నరసింహులు, నరేంద్రరెడ్డి, రాము, సినిమా నారాయణ, సీనియర్ నాయకుడు కొట్టాల రంగయ్య, చిలకల రవి, అమీర్, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: హిందూపురం రూరల్ మండలంలోని మిట్టమీదపల్లి వద్ద మహానేత డా. వైఎస్ఆర్ విగ్రహం వద్ద కన్వీనర్ రాము ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, తదితరులు పాల్గన్నారు.

చిలమత్తూరులో...

చిలమత్తూరు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా నేత గిరిధర్‌రాజు, మాజీ మండల కన్వీనర్ మద్దిపి లక్ష్మీనారాయణ, సర్పంచులు శంకర్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, ఎస్సీ సెల్ చిన్నప్పయ్య, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, రంగారెడ్డి, దామోదర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గిరీష్‌రెడ్డి, దేవనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి మంగళవారం మండలంలోని అన్ని పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కదిరేపల్లి క్రాస్‌లో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

రొళ్ల: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంతో పాటు పిల్లిగుండ్ల క్రాస్‌లో మహానేత వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, వైస్ కన్వీనర్ నగేష్‌గౌడ, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రకాష్, ప్రసన్నకుమార్, నగేష్‌రంగారెడ్డి, శివగంగా, సురేష్, యర్రగుంటప్ప, లింగరాజు, రంగారెడ్డి, గోవిందప్ప, సీఎం సీఎం ఘట్ట రవి, మధు, ఈరన్న, శివరామప్ప, శివకుమార్, నరసింహమూర్తి, ఎం.నాగరాజు, మహంతేష్, నాగప్ప, హనునాయక్, ఈరనాయక్, శివన్న, శంకర్‌రెడ్డి, నాగరాజు, పుట్టప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: వైఎస్సార్ చనిపోయి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు కొనియాడారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో పార్టీ శ్రేణులతో కలసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయ, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, ఎంపీటీసీలు నారాయణ, హనుమంతరాయ, సర్పంచులు హితేంద్ర, సదానందగౌడ, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

అగళి: ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సజీవంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో సరికొత్త పుంతలు

సాక్షి పుట్టపర్తి: చెరగని చిరునవ్వుతో పాలన అందించిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు మాలగుండ్ల శంకరనారాయణ కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెనుకొండలోని తన నివాసం వద్ద వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. శంకరనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ హయంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఏదో విధంగా లబ్ధి పొందిందన్నారు. ఉచిత కరెంటు, ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ , 108 వంటి పథకాలతో సంక్షేమాన్ని సరికొత్త పుంతలు తొక్కించారన్నారు. పోలవరంతో పాటు ఎన్నో బహుళార్థక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో పెనుకొండ నియోజవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుడిబండ: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, పంచాయతీ అధ్యక్షుడు నాగేంద్ర , బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతరాజు, ఎంపీటీసీ సభ్యులు సుశీల, సర్పంచ్ గౌరమ్మ, నాయకులు రామచంద్ర, తమ్మన్న, బుడికి రంగప్ప, గోవిందు, స్టూడియో బోజరాజు, రామకృష్ణ, నయాజ్, ఈరన్న, రమేష్, నాగ, కరేగౌడ, నాగరాజు, చిక్కన్న, నాగమణి, మమత, లోకమ్మ, అనుసూయమ్మ, శివకుమార్, మల్లేష్, చంద్ర, శ్రీరామప్ప, పురుషోత్తం, బాబు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గుమ్మయ్యగారిపల్లి క్రాస్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటేశ్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, బాలన్నగారిపల్లి రామకృష్ణారెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, గోరంట్ల ఉప సర్పంచ్ రాజారెడ్డి, మాజీ సర్పంచులు నార్శింపల్లి శివారెడ్డి, ఎంపీపీ భార్త నరసింహమూర్తి , శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మడకశిర రోడ్డులోని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పోగాకు రామచంద్ర, పట్టణ,మండల కన్వీనర్లు బోయ నరసింహ, సుధాకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు శేషాద్రి, తయ్యూబ్, సద్దాం, నాయకులు వైశాలి జయశంకర్‌రెడ్డి, నాయుడు, గణప్ప, క్రిష్టా, బాబు, శ్రీరాములు, యాసిన్, కొండలరాయుడు, సర్పంచ్ నాగరాజు, చెన్నకేశవులు, సోమశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, మల్లిరెడ్డి, పిట్టా బాబు, నారాయణస్వామి, సాయిరాంనాయక్, నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, చిట్రా మల్లికార్జున, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ఆధ్వర్యంలో తొలుత వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సర్పంచ్ లక్ష్మీ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, కోఆప్షన్ సభ్యులు బషీర్, మాజీ ఎంపీపీ హనోక్, నాయకులు ప్రభాకర్‌గౌడ్, మల్లన్న, లక్ష్మీనారాయణరెడ్డి, తిప్పన్న, రామాంజి, అస్లాం, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామాంజి, నరసప్ప, నారాయణస్వామి, రవీంద్రరెడ్డి, ,చలపతి, శ్రీనివాసులు, అంజినరెడ్డి, చరణ్, శ్యాంప్రసాద్‌రెడ్డి, అల్లాబకాష్, హపీజ్ పాల్గొన్నారు.



చిలమత్తూరులో...



అగళిలో ...



గుడిబండలో...

పేదల పెన్నిధి వైఎస్సార్



మడకశిరలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు

మడకశిర: దివగంత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధి అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం వైఎస్సార్ సర్కిల్‌లో ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి ఆయన నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్సార్ భౌతికంగా మన మధ్యలో లేకపోయిన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా తండ్రి బాటలో నడిచి పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. వైఎస్సార్ హయాంలో మడకశిర ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. మడకశిరను విద్యారంగంలో రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత వైఎస్సార్‌దే అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ విభాగం అధ్యక్షుడు రంగేగౌడ్, మండల, పట్టణ కన్వీనర్లు రామిరెడ్డి, సతీష్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ జయరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ అన్సార్, నియోజకవర్గ యువజన, బూత్ కమిటీ అధ్యక్షులు శేషాద్రి, మల్లికార్జున, వివిధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు సత్యనారాయణయాదవ్, రేకులకుంట హనుమంతరాయ, నాగభూషణ్‌రెడ్డి, రంగనాథ్, మంజునాథ్, కరియన్న, హనుమంతు, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి మూర్తి, సికిందర్, రవీంద్రరెడ్డి, మధు, మధుసూధన్, హనుమంతరాయప్ప, జయరామ్, సిద్దగంగప్ప, రఘునందన్, రంగనాథ్, గోపి, నరసింహ, రంగస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పురం'లో ఘన నివాళి



హిందూపురం: ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక, మధుమతిరెడ్డి తదితరులు

చిలమత్తూరు: పేదల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు రమేష్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం హిందూపురం పట్టణంలోని పరిగి బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహనేత వైఎస్సార్ హయాంలో విద్య , వైద్యం, ఉచిత విద్యుత్, సొంతింటి కలను నెరవేర్చి కోట్ల ప్రజలకు న్యాయం చేకూర్చారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన తర్వాత రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలోని చిన్నపిల్లల వార్డుల్లో బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఏ శివ, ఎంపీపీ రత్నమ్మ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు వాల్మీకి లోకేష్, జిల్లా కార్యదర్శులు గిరీష్‌రెడ్డి, తిప్పేరుద్రయ్య, కౌన్సిలర్ వెంకటనాగేంద్రబాబు, షాజియా, రోషన్ అలీ, తిమ్మిరెడ్డి, శ్రీరాములు,లక్ష్మీనారాయణ, మింటు, శబరీష్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

రొళ్ల: పట్టణ సమీపంలోని 544ఈ జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కుమారుడు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. కర్ణాటక రాష్ట్రం చిక్కమంగళూరు నుంచి పావగడ తాలూకా నాగలమడకలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దర్శనార్థం కోసం నలుగురు కలసి కారులో బయలు దేరారు. గుడిబండ మండలం మందలపల్లివడ్రహట్టి చెందిన కుమార్ అతని కుమారుడు అభి ఇద్దరు ద్విచక్ర వాహనంలో రొళ్ల వడ్రహట్టిలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. రొళ్ల నుంచి అగళి మండలం మధూడికి వెళ్లే జాతీయ రహదారి సర్కిల్‌లో అగళి వైపు నుంచి వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంలో వెళుతున్న కుమార్, అతని కుమారుడు అభి గాయపడ్డారు. క్షతగాత్రులను సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ ఇదాయితుల్లా, కానిస్టేబుల్ నరసింహమూర్తి ఘటన స్థలాన్ని పరిశీలించారు.

రెండు ఎఫ్‌పీ షాపుల సీజ్

రొళ్ల: మండల పరిధిలోని ఆవినకుంట (ఎఫ్‌పీ షాపు నంబర్ 5), కె.బ్యాడిగెర (ఎఫ్‌పీ షాపు నంబర్ 19)లపై మంగళవారం మధ్యాహ్నం విజిలెన్స్ సీఐ మగ్బూల్‌భాషా దాడులు నిర్వహించారు. ఆ షాపుల్లో ఉండాల్సిన వాటికన్నా అధికంగా నిత్యావసర సరుకులు నిల్వ ఉన్నట్లు గుర్తించి రెండు షాపులను సీజ్ చేశారు. అనంతరం స్థానిక సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మికి సరుకును అప్పగించారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న బొజ్జ గణపయ్య

పావగడ: పట్టణ వ్యాప్తంగా పలు వినాయక విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి పట్టణ పరిధిలో సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో స్థానిక మున్సిపల్ అధికారుల చొరవతో తుమకూరు రోడ్డులోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం పక్కన ఉన్న బావిని ఏర్పాటు చేయడంతో వినాయక విగ్రహాలను అందులో నిమజ్జనం చేస్తున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

పనులు పూర్తి చేయండి

అమరాపురం: 'నాడు–నేడు కింద మండలంలోని 17 పాఠశాలలకు మంజూరైన నిధులు రూ.1.2 కోట్లు ఆయా పాఠశాలల గ్రాంటులో ఉన్నాయి. నిధులు మురిగిపోకుండా వెంటనే పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయాలి' అని ఎంపీపీ ఈరన్న డిమాండ్ చేశారు. ఫేజ్ 2లో ఆగిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.

నిరుద్యోగులకు శిక్షణ

హిందూపురం: కియా కంపెనీ ఆధ్వర్యంలో పేద నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించే సామాజిక కార్యక్రమంలో భాగంగా బస్సు డ్రైవర్ల శిక్షణ ఇస్తున్నట్లు డీపీటీఓ టీ.మధుసూదన్ అన్నారు. మంగళవారం రాత్రి హిందూపురం ఆర్టీసీ డిపోలో సంభవ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. కియా ద్వారా ఎంపికైన 16 మందికి 32 రోజులు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం దశల వారీగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో హిందూపురం డీఎం శ్రీకాంత్, ఎస్‌టీఐ తిరుమలేష్, మెకానికల్ ఇన్‌చార్జ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మారెమ్మ ఉత్సవాలు



చోళమాంబదేవిని ఊరేగిస్తున్న భక్తులు

అమరాపురం: మండలంలోని దేవగానపల్లి, నగోనపల్లి, వీరాపురం, మద్దనకుంట, హలుకూరు, అమరాపురం, బంగారుపాళ్యం, పుల్లీకుంట తదితర గ్రామాల్లో మంగళవారం మారెమ్మ ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు పిండితో కలశాలను ఏర్పాటు చేసుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి , అమ్మవారికి హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.